# మనిషికీ మనిషికీ మధ్యన

శాటివారిని పిల్లలుగానీ పెద్దలుగానీ పేరు పెట్టి పిలవ గూడదనుకునే సంస్కారం మనది. అసలు పేర్లలోనే అమ్మ, అక్క, అన్న లాంటి మాటలను కలుపుకోవడం ఒక్క మనకే చేతనయిందనిపిస్తుంది. గుజరాతీలో వల్లభ్‌భాయీ ఉంటే మరాఠీలో శాలినీ తాయీ ఉంటుంది. తాయీ అంటే అమ్మ. మనకు అందరూ స్వంత మనుషులలాగే కనబడతారు. అందుకే ఎవరినయినా అనుమానం లేకుండా పలకరించడం మాట్లాడడం మనకు బాగా వస్తుంది. పల్లెలోనయితే ఊ రివారందరూ ఒకరికొకరు తెలిసి ఉంటారు. చాలా మంది ఒకరినొకరు ఏవో వరసలు పెట్టి పిలుచుకుంటారు కూడా. అందుకు కులాలు మతాలు వంటివి ఏనాడూ అడ్డు రావు. కంచంలో అన్నం పెట్టుకుని తింటూ తింటూనే పక్కింటి దాకా నడిచి వపోయి అక్కా ఎం తొక్కే అన్న అక్కలను ె ంత మందినో చూచాను. ఆ అక్క ఆప్యాయంగా తను వండుకున్నదాంట్లో కొంత ఈ చెల్లికి పంచి ఇస్తుంది. ఇద్దరూ ఆమాటా ఈమాటా మాట్లాడుకుంటూ అక్కడే భోజనం పూర్తి చేస్తారు. ఇటువంటి వాతావరణం చూచినవారికి ఇదంత చెప్పుకోవలసిన విషయమా అనిపిస్తుంది. కానీ మన మధ్యన గిరి గీచుకును తమ ప్రపంచంలోనే బతికిన బతుకుతున్న వారు కూడా చాలామంది ఉన్నారు. ఏండ్లయినా పక్క ఇంట్లో ఉండే మనుషులెవరో తెలియకుండా గడిచే పద్ధతి కూడా ఒకటుంది.మనుషులమధ్యన సంబంధాలంటూ ఉంటే అవి కేవలం వ్యాపారపరమయినవే అనుకునే దాకా మారింది ప్రపంచం. పలకరించుకోవడమే తెలియని వారికి కొత్తవారితో కలిసి కూచోవడం ముచ్చట్లాడడం, ముట్టుకోవడం బహుశః వింతగా కనిపిస్తాయి. భారతదేశం వదిలి పెట్టి మరో దేశం పోయిన మన రచయిత ఒకాయన ఒక చోట భారతీయులను వర్ణిస్తూ భలేగా రాశాడు. ణా దేశంలో టైం చూడవలసి వస్తే గౌరవంగా పక్కవారిని అడగడమనే పద్ధతి లేదు. ఘడియారం ఉందని గమనిస్తే చాలు, పక్కవారి చేయి అందుకుని తిప్పి మేమే టైం చూచుకుంటాం అంటాడాయన. ఇది అందమయిన నిజం. రైల్లోనో బస్సులోనో ప్రయాణానికి బయలుదేరితే సీటు దొరికిన మరు క్షణం మనం చేసే పని పక్కవారిని పరిచయం చేసుకోవడం. ఎటువంటి అరమరికలూ లేకుండా ఎక్కడి దాక వెళుతున్నారని మొదలు పెట్టి పెళ్లి సంబంధాలదాకా పోతుంటాయి ఇటువంటి పరిచయాలు. రైలు స్నేహం పేరున తమిళం లో ప్రసారమయిన టీవీ సీరియల్ ఒకటి మంచి జనాదరణపొందడం గమనించ దగిన సంగతి. నాగరికతి బలిసిన పెద్దక్లాసయితే మాత్రం ముందు భయంకరమయిన నిశ్శబ్దంతో ప్రయాణం మొదలవుతుంది. ఎవరో ఒకరు చొరవ తీసుకుని తొలి ప్రయత్నం చేస్తే చాలు. అప్పటి దాకా ఉండిన బిగువంతా కర్పూరంలా కరిగి పోయి మాటలు మంచితనం పరుచుకుంటాయి.